క్లుప్తంగా

డీజేలకు అనుమతి లేదు

గార్ల: గణేశ్ నిమజ్జన సమయంలో పోలీసుల ఆదేశాలు పాటించని నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ సూచించారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనం ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్ పెట్టొదన్నారు. నిమజ్జనంలో బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధించామన్నారు. నిమజ్జనం సమయంలో ఏరు, చెరువులు, కుంటల వద్దకు చిన్న పిల్లలు రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఖాళీగా ఉన్న మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.తిరుపతిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 20 ఉదయం 11గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలన్నారు.

వైద్యశిబిరం



నెహ్రూసెంటర్: శ్రీసత్య లయన్స్ ఆస్పత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబునాయక్ తండాలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో శ్రీవిజయ ఆస్పత్రి, శ్రీసీతారామ మెమోరియల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 230మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు రొయ్యూరు సురేష్, ధారవత్‌రెడ్డి నాయక్, కవిత, జాటోత్ వేణు, జగదీశ్వర్, విజయలక్ష్మీ, రామునాయక్ పాల్గొన్నారు.

రామన్నగూడెంలో..

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 180 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యబృందం సందీప్ చరణ్, సంధ్య కవిత, సాయికృష్ణ, కందునూరి సుకన్య, స్వరూపరాణి పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు



కేసముద్రం: మండల కేంద్రంలోని ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండప వద్ద ఆదివారం పుష్పమాలికలతో ఆరడుగుల వేంకటేశ్వరస్వామి రూపాన్ని అలంకరించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే'

దంతాలపల్లి: రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలో కార్యకర్తలతో కలిసి గణపతి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ పాల్గొన్నారు.

గణనాథుడి ఆశీస్సులతో అభివృద్ధి



తొర్రూరు: అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



కురవి: అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై సతీష్



గూడూరులో..



మహబూబాబాద్: పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



మహబూబాబాద్ రూరల్: అన్నదానం చేస్తున్న పద్మం ప్రవీణ్ కుమార్, ధనలక్ష్మి దంపతులు

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి
- మండపాల వద్ద అన్నదానాలు

తొర్రూరు: గణనాథుని ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే కుమార్తె మాన్వి పేరిట మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే దంపతులు యశస్వినిరెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు నిరంజన్‌రెడ్డి, గంజి విజయ్‌పాల్‌రెడ్డి, జాటోతు హామ్యానాయక్, రామచంద్రయ్య, సోమ రాజశేఖర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని స్నేహనగర్‌లోని వినాయక మండపం వద్ద గణనాథుడి ఆదివారం చైర్మన్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిట్యాల జనార్దన్, శంకర్ పాల్గొన్నారు.

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు గణేశ్ మండపాల వద్ద ఆదివారం అన్నదాన ప్రసాదాలను నిర్వాహకులు అందజేశారు. కురవిలోని గొల్లగుట్ట బజార్‌లో వినాయక మండపాల వద్ద సాయి అలేఖ్య, ఆమెడ మల్లికార్జున్ ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ ప్రారంభించారు.

గూడూరు: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండపాల వద్ద పూజలు, అన్నదానాలు చేశారు.

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని 11 వార్డు గోపాలపురం వినాయకుడిని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పింగ్రాల రాందాసు, బోడ రవి, మందాటి శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు. 24వ వార్డు వడ్డెర కాలనీలో అన్నదానం చేశారు.

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోయంగ్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై రాజు ప్రారంభించారు.

వీరుల త్యాగాలతో వెట్టిచాకిరి విముక్తి



నివాళులర్పిస్తున్న నాయకులు

కురవి: కమ్యూనిస్టుల వీరోచిత పోరాటాలతో తెలంగాణలో బానిస వెట్టిచాకిరి విముక్తి అయిందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ వారోత్సవాల్లో భాగంగా అమర వీరుల స్తూపం వద్ద జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. భూస్వామ్య శక్తుల దోపిడీ, దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన ఉద్యమాన్ని సాగించి 3వేల మంది ప్రాణాలను బలిపెట్టి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, పెద్ది శ్రీను, బాబు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న చాగంటి వెంకటయ్య

నెల్లికుదురు: ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామ పంచాయతీ సిబ్బంది బతుకులు మాత్రం మారడం లేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 40ఏళ్లుగా గ్రామ ప్రజలకు ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తు విపత్కర పరిస్థితుల్లో కూడా సిబ్బంది సేవలందించినట్లు తెలిపారు. అయినా వారి బతుకులు మారడం లేదన్నారు. వరదల ఉధృతి కారణంగా జలమయంలో ఉన్న గ్రామాలకు కార్మికులు తమ వంతు కృషి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం కార్మికులను గుర్తించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అప్పిరెడ్డి, ఇస్సంపల్లి సైదులు, శ్రీను, రాము, యాకయ్య, రామకోటి, సుభాన్, వెంకన్న పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి



ప్రైవేట్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు: పేద విద్యార్థుల అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలు కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఆదివారం ట్రస్మా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఎమ్మెల్యే ప్రదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంతాఓ రాము, ట్రస్మా నాయకులు రమేష్‌రావు, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన అన్నివర్గాల ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో సీనియర్ కాంట్రాక్టర్ చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచముఖ అభయ అంజనేయస్వామి ఆలయంలో చేపట్టిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.

పరామర్శ..

మండలంలోని అమ్మాపురం, కంఠాయపాలెం గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు.

ఎస్సీ వర్గీకరణ పేరుతో కాలయాపన



మాట్లాడుతున్న ఎల్లయ్య

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను కమిటీల పేరా కాలయాపన చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్యమాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేటీఆర్ కాలనీలో ఆదివారం సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని, కమిటీల పేరా కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పులి శ్రీను, ధాధా, రాజేందర్, సమ్మయ్య, జయలక్ష్మీ, సుధా, మహేష్, నాగరాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



దంతాలపల్లి: హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు మోహన్, కుమారస్వామి అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో సెప్టెంబర్ 30న హైదరాబాద్‌లో నిర్వహించే సభ వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికుల హక్కులను దెబ్బతీసిందన్నారు. కార్యక్రమంలో ఊడుగుల గంగయ్య, సోమయ్య, భూపతి ఉమేష్, హనుమంతు, లింగయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి



గార్ల: మాట్లాడుతున్న ఉద్యమకారులు

కేసముద్రం: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సత్కరించాలని కేసముద్రం మండల ఉద్యమకారులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో చాగంటి కిషన్, గుగులోతు దస్రూనాయక్, బట్టు శ్రీను, పింగిలి శ్రీను, షేక్ ఖాదర్, దండు శ్రీను, వీరన్న, పరమేశ్వర్, వెంకన్న, భాస్కర్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గార్ల: ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం స్థానిక నెహ్రూసెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతీ ఉద్యమకారుడికి 250గజాల ఇంటి స్థలం, పింఛన్ నెలకు రూ.5వేలు, గుర్తింపుకార్డులు, బస్‌పాస్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ సత్యనారాయణ, నాగేశ్వరరావు, సక్రు, వజ్రం నాగేశ్వరరావు, జాని, వెంకట్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దాతల సాయం



నెల్లికుదురు: సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

మరిపెడ రూరల్: మండలంలోని సీతారంతండా వరద బాధితులకు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో హైకోర్టు అడ్వకేట్ తేజావత్ జాగురాంనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ వెంకన్ననాయక్ బాధిత కుటుంబాలు దుస్తువులు పంపిణీ చేశారు. అలాగే బాల్నిధర్మారం, సీతారాంతండా, ఉల్లెపల్లి గ్రామాల బాధితులకు హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందజేశారు.

నెల్లికుదురు: వరద బాధితులకు మేమున్నామంటూ నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయూర్ పట్నాలా సారథ్యంలో ఓపెన్ టెక్టస్ కార్పొరేట్ సంస్థ సహకారంతో ఆదివారం వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్, వివేక్, మహేష్, రామకృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దాసరి రాములుకు మాతృవియోగం



మహబూబాబాద్ అర్బన్: ఎస్సీ జాతీయ నాయకులు దాసరి రాములు తల్లి దాసరి గురువమ్మ(105) శనివారం రాత్రి మృతిచెందారు. ఆదివారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, హరికొట్ల రవి, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పరామర్శించారు.

ఆర్థికసాయం

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో కందూకూరి నవీన్ ఆరు నెలలుగా అనారోగ్యం బాధపడుతున్నాడు. ఆదివారం నవీన్ పదో తరగతి మిత్రులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

పెద్దవంగర: రాష్ట్రంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు ప్రసాద్‌బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైన భిక్షపతి, నాయకులు కుమారస్వామి, శ్రీనివాస్, భాస్కర్, సోమవీరన్న పాల్గొన్నారు.

మందుల వితరణ

గార్ల: గార్లలోని సురేఖ మెడికల్ షాపు యజమాని కమల్‌కుమార్ అగర్వాల్ ఆదివారం గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి రూ.10వేల విలువ గల మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆస్పత్రి డీసీహెచ్ఎస్ వెంకట్రాములు, హనుమంతరావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలం కబ్జా సరికాదు

పెద్దవంగర: శ్మశానవాటిక స్థలం కబ్జా చేయడం సరికాదని పూసలి కులస్తులు తన్నీరు గురువయ్య, మున్నూరు రాంనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామంలో వారు మాట్లాడారు. గ్రామంలో ఎవరైన మృతి చెందితే దహన సంస్కారాలు చేసుకునేందుకు 70 ఏళ్ల కిందట శ్మశానవాటికను ఏర్పాటు చేసుకున్నామన్నారు. నాటి నుంచి నేటి వరకు వరకు శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ గ్రామానికి చెందిన ఓ భూస్వామి శ్మశానవాటికను ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రీడా పోటీలు ప్రారంభం



తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీయువకులు క్రీడా పోటీల్లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో డ్రీమర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రోబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సోమరాజశేఖర్, నరేందర్ రెడ్డి, చిట్టిమళ్ల మహేష్ పాల్గొన్నారు.

పరామర్శ

మహబూబాబాద్ రూరల్: ధరణి పోర్టల్ కొర్రీల కారణంగా మనోవేదనకు గురై వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ద్వారకపేటకు చెందిన కాసర్ల సోమిరెడ్డి శనివారం రాత్రి మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా సీపీఐ కార్యదర్శి బి.విజయసారథికి సోమిరెడ్డి స్వయానా మామయ్య కావడంతో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, తదితరులు విజయసారథిని పరామర్శించారు.

కరపత్రాల ఆవిష్కరణ

దంతాలపల్లి: తెలంగాణ సాయుధ పోరాటంలో హిందూ, ముస్లింలు కలిసి పోరాటం చేశారని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరన్న అన్నారు. ఆదివారం మండలంలో సెప్టెంబర్ 13నుంచి 18వరకు జరిగే తెలంగాణ సాయధ రైతాంగ పోరాట విజయాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు యాకయ్య, లింగయ్య, ప్రవీణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

డోర్నకల్: తొర్రూరులో ఆదివారం జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో డోర్నకల్ సెయింట్ అగ్నేస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు బిజిగ ధనలక్ష్మిని ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి సన్మానించారు.

నిర్మాణం ఆపాలి

నర్సింహులపేట: మండలంలోని పడమటిగూడెంలోని పాఠశాల ప్రహరీ పక్కన నిర్మాణం చేస్తున్న మండపం పనులను ఆపివేయాలని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ నోటీసు జారీ చేశారు. గ్రామంలో మండపం నిర్మాణంపై ఇరువర్గాల గొడవల కారణంగా అనుమతి లేకుండా జరుగుతున్న పనులను నిలిపివేయాలని నోటీసు జారీ చేశారు.

బియ్యం వితరణ

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం కొత్తకాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద అన్నదానం కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బానోత్ భీముడు రూ.18వేల విలువ గల క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధారావత్ విజయ్, గంగావత్ అరుణ్, సుమన్, సాయి, యశ్వంత్, గౌతమ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

బయ్యారం: మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన కల్తి కృష్ణ నెలరోజుల క్రితం సెల్‌ఫోన్‌ను పోయిందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో టెక్నాలజీతో పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న గార్ల–బయ్యారం సీఐ రవికుమర్, ఎస్సై తిరుపతి బాధితుడికి ఆదివారం సెల్‌ఫోన్‌ను అందజేశారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

మహబూబాబాద్ రూరల్: గణేశ్ నిమజ్జనం సందర్భంగా పట్టణంలో వినాయకుడి శోభాయాత్ర ఊరేగింపుల్లో డీజేలు ఏర్పాటు చేయవద్దని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో డీజేలు నిర్వహించే వారిని ఆదివారం ముందస్తుగా బైండోవర్ చేశారు. డీజేలు ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

క్రైం కార్నర్..

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

మరిపెడ రూరల్: కూలీకి వెళ్లిన ఓ వ్యక్తి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. రైతు నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని రైతు ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచి బంధువులు ధర్నాకు దిగారు. ఈ సంఘటన మండలంలోని మాకులతండాలో ఆదివారం చోటు చేసుకుంది. తండాకు చెందిన బాధావత్ శ్రీను(37) అదేతండాకు చెందిన రైతు గుగులోతు బాలునాయక్‌కు చెందిన నడవని విద్యుత్ మోటార్‌ను బావి నుంచి బయటకు తీయడానికి కూలీ పనుల నిమిత్తం వెళ్లాడు. ఈక్రమంలో బావిలోని విద్యుత్ మోటార్ బయటకు తీసే క్రమంలో నీట మునిగి శ్రీను మృతి చెందాడు. శ్రీను మృతికి కారణం బాలునాయక్ అని, న్యాయం చేయాలని మృతదేహాన్ని రైతు ఇంటి ముందు ఉంచి బంధువులు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు ససేమిరా అన్నారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: అతివేగంగా వచ్చిన ఓ కారు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్రగాయాలైన సంఘటన మహబూబాబాద్ పట్టణంలోని ఏటిగడ్డతండా ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని ఏటిగడ్డతండాకు చెందిన ఇద్దరు యువకులు భూక్య సాయిరాం, గుగులోతు నితిన్ స్థానిక గాయత్రి గుట్ట బజారు ప్రాంతానికి వెళ్లి ఇంటికి నడిచి వస్తున్నారు. ఈక్రమంలో నర్సంపేట వైపు నుంచి ఎదురుగా అతివేగంతో వచ్చిన ఓ కారు వారిద్దరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే ఆటోలో చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. జరిగిన ప్రమాదంపై యువకుల కుటుంబ సభ్యులు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఐదుగురిపై కేసు నమోదు

గార్ల: పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని ఓ వ్యక్తికి మద్యం తాగించి అతడిపై కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపర్చిన ఐదుగురిపై కేసు నమోదైన సంఘటన ఆదివారం గార్లలో చోటుచేసుకుంది. ఎస్సై జీనత్‌కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు.. గార్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన గుగులోత్ మధు, గార్లకు చెందిన బోడ వీరన్న కుటుంబాన్ని తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడు. గతంలో పలుమార్లు వేధింపులకు గురిచేసిన మధుపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అతడిలో మార్పు రాలేదు. దీంతో బోడ వీరన్న, అతని కుటుంబ సభ్యులు ఐదుగురు కలిసి పథకం ప్రకారం మధును ఇంటికి పిలిపించి మద్యం తాగించి కర్రలతో దాడి చేయగా అతని కాలు విరిగింది. బాధితుడి భార్య అశ్విని ఫిర్యాదు మేరకు బోర వీరన్నతో పాటు కౌసల్య, రమేష్, వీరు, మరో మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

చైన్ స్నాచర్ సీసీ పుటేజీ లభ్యం



బైక్‌పై వెళ్తున్న చైన్ స్నాచర్

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయానికి వెళ్లే దారిలో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్కెర రామాచారి భార్య ఉమాదేవి మెడలోనుంచి ఈనెల 3వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి బంగారు పుస్తెల తాడు, ఒక తులం బంగారు చైన్ బలవంతంగా లాక్కొని పారిపోయాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సదరు వ్యక్తి ద్విచక్రవాహనంపై పరారైన ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి, నిందితుడి ఫొటోను విడుదల చేశారు. అగంతకుడిని ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెద్దవంగర: మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 2007–08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల్లో ఆత్మీయంగా కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేష్, అశోక్, నాగరాజు, మహేందర్, బాలరాజు, ప్రశాంత్, సురేష్, జైపాల్ అనిల్, స్వప్న, అనిత, నీరజ, వాణి, సంధ్యలు పాల్గొన్నారు.